# ధ్యేయం

**ఎయిర్ పోర్ట్‌లో గాయత్రిని చూసిన ప్రతి ఒక్కరిలోనూ ఏదో బొమ్మ అడుగులు వేస్తున్నట్టు విభ్రాంతి...!**

ఎయిర్ పోర్ట్‌లో నుంచి బయటకు వచ్చి కార్లో కూర్చునేటంత వరకూ అందరి కళ్ళూ ఆమెపైనే...

ఆ పట్టుచీర... పట్టుచీర కట్టుకున్న వైనం... కొన్ని క్షణాలపాటు సర్వం మరిచారు.

కృష్ణానది తీరాన వున్న అమరావతి ఆ సాయం సంధ్యలో నాత సోయగాలను వెదజల్లుతున్నది.

పేరి శాస్త్రి సకుటుంబ సమేతంగా వచ్చిన కారు అక్కడ ఆగింది.

అతని మనసునిండా నిర్లిప్తత...

నేటికీ మాతృభూమిపై కాలు పెట్టగలిగాడు...

కానీ, గడిచిపోయిన గతం మాత్రం ఇంకా లీలా మాత్రంగా గుర్తుకు వస్తూనే వున్నది.

అర్ధరాత్రి ఎప్పుడో దాటిపోయింది.

రెండు గంటల సమయంలో శాస్త్రీ ఫోన్‌లో విన్న విషయాలకు దిగ్భ్రాంతుడయ్యాడు.

ఎడతెగని ఆలోచనలు...

ఎటూ నిర్ణయించుకోలేకపోతున్నాడు.

ఎయిర్ కండిషనర్ గదిలో సయితం అతనికి చమటలు పడుతున్నాయి.

గాయత్రి కోసం బెడ్‌పై చూశాడు.

లేదు...

దూరంగా, సోఫాలో అర్ధనగ్నంగ...

ప్... తను వచ్చిందే ఒంటి గంటకు. గాయత్రి ఎక్కడకు వెళ్ళి వచ్చిందో, బహుశా ఏ పార్టీకో వెళ్ళి వుండాలి. ఈ నగరంలో పార్టీలేని రోజంటూ అసలు వుండదు. పార్టీ అంటే... ఎక్కువ మంది కలిసి త్రాగడమే, తినడమే కాదు... ఇద్దరు ముగ్గురున్నా చాలు...!

తనలో తనే అనుకుంటూ సోఫాలో అత్యంత అధునాతనమయిన చలి దుస్తుల్లో ఆదమరచి నిద్రపోతున్న భార్య గాయత్రిని రెండు చేతులతో లేపి, బెడ్‌పైకి చేర్చాడు.

దుర్గ గదిలో ఇంకా లైటు వెలుగుతూనే వుంది.

తలుపు నెట్టుకుని, కూతురి గదిలోకి ప్రవేశించి, అక్కడి దృశ్యాన్ని చూడలేక కళ్ళు మూసుకుని బయటకు వచ్చేశాడు పేరి శాస్త్రి.

"ఓహ్ డాడ్... వాట్ హాపండ్... యూ డోంట్ హావ్ మానర్స్... డోన్ట్ యూ నో దట్ యు హావ్ టు నాక్ ది డోర్ బిఫోర్ యు ఎంటర్... వాట్ హాపెండ్ నౌ..." దుర్గ అంటున్నది.

ఆ గదిలో తను చూసిన దృశ్యాలనే ఇంకా మరచిపోలేకుండా వున్నాడు శాస్త్రి.

ఒక అమ్మాయి అర్ధనగ్నంగా నృత్యం చేస్తుంది. మరో ముగ్గురు ఆ అమ్మాయిని తదేకంగా చూస్తున్నారు. దుర్గ వాళ్లను ఫోటోలను తీస్తున్నది.

ఈనాడు యువతరం కంబైండ్ స్టడీ... డిస్కషన్స్... డి చేటింగ్... అనే రకరకాల పేర్లతో అంతర్గతంగా మాదక ద్రవ్యాలను సేవించడం, నగ్నంగా ఒకరినొకరు చూసుకోవడం, పాప్ మ్యూజిక్ వినడం, కప్పు గంతులు వేయడం, గొంతు చించుకుని అరవడం... దీనికి ఒక కొత్తరకం పేరుని పెట్టుకోవడం... ఇలా వుంది. నేటియువతపోకడబాబా!

ఈ స్వేచ్ఛ మానవ జాతిని అంతం చేస్తోంది.

తను ఫోన్లో విన్న విషయం దుర్గకు చెప్పడమా... లేక మరొకసారి గాయత్రిని లేపడమా అనే మీ మాంసలో గాయత్రిని లేపడానికి మరొకసారి ప్రయత్నం చేసి సఫలీకృతుడు కాలేకపోయాడు.

"ఏయ్ దుర్గా... ఈ రోజు ఆంజనేయ శాస్త్రిని పోలీసులు పట్టుకున్నారట... నేను అర్జెంటుగా బయటకు వెళ్ళాలి. మీ మమ్మీకి ఈ విషయం చెప్పు..."

'పోలీసులు పట్టుకెళ్ళారా? ఎందుకు? అన్న మాటలు దుర్గ నోటి నుంచి రానేలేదు.

"వాట్ దపాల్ యుడు నౌ... లెటజ్ దట్ ఫెలో హాంగ్ హిమ్ సెల్ఫ్" అంటున్న దుర్గకు ఏం సమాధానం చెప్పాలో శాస్త్రికి తెలియలేదు.

'వాట్ హావ్ యు డన్ ఎబౌట్ మై మారేజ్ విత్ రిచర్డ్స్' ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పకుండానే శాస్త్రి బయటకు వెళ్ళిపోయాడు.

ఏ ఆంధ్రుడికి ఎటువంటి కష్టం వచ్చినా ఆర్.ఎస్.ఎస్ (అంటే రామానంద శాస్త్రి) అక్కడ ప్రత్యక్షమవుతుంటాడు.

అమెరికాలో ఆయన అందరికి ఆర్.ఎస్. ఎస్సే! తెలుగువారికి మాత్రమే రామానంద శాస్త్రి!

"ఓకే శాస్త్రి... నీ కొడుకుని ఒక అటార్నీ ద్వారా బయటకు తీసుకువద్దాం. మర్డర్ జరిగిన సమయంలో నీ కొడుకు అక్కడ ఉన్నాడు. అతనే మర్డర్ చేసినట్టుగా కానీ, మర్డర్ చేయించినట్టుగా కానీ ఎక్కడా సాక్ష్యం లేదు కదా! ముందు పోలీసు కస్టడీలోనుంచి బయటకు తీసుకు వచ్చాక మిగిలిన విషయాలను ఆలోచిద్దాం. గాయత్రికి తెలుసా ఈ విషయాలు..."

ఆర్.ఎస్.ఎస్. అలియాస్ రామానంద శాస్త్రి చిరునవ్వులో అడిగాడు.

ఆంజనేయశాస్త్రి విడుదలయ్యాడు.

ఆర్.ఎస్.ఎస్. పుణ్యాన కేసుల్లు నుంచి బయటపడ్డాడు.

పేరిశాస్త్రి అదొక వరప్రసాదంగా భావించాడు.

ఆంజనేయశాస్త్రి క్రమక్రమంగా కోలుకున్నాడు.

దుర్గ మాత్రం రిచ్చర్డ్స్‌ను పెళ్ళి చేసుకుంటాననే పట్టుదలను వదలడం లేదు. ఇంకో కొద్ది రోజుల్లో తనకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుందనే విషయం ఆమెకు తెలుసు!

పేరిశాస్త్రికి ఆర్.ఎస్.ఎస్. సూచించిన మార్గం సజావుగా వున్నట్టు తోచింది.

కానీ, ఆ మార్గంలో నడిచేదెవ్వరు?

తనొక్కడే...!

అయినా ప్రయత్నించి ఆ మార్గంలోనే నడిపించాలి అనే నిర్ణయానికి వచ్చాడు పేరిశాస్త్రి.

సీతానగరం...

కృష్ణానదీతీరం...


రామాలయం...

పేరిశాస్త్రి తండ్రి సుబ్బరాయ శాస్త్రిగారు ఆ ఆలయ పూజారి.

ఆయన నడుస్తుంటే సాక్షాత్తూ భగవం

చిత్తూరి కోటేశ్వర రావు

కథానిక



తుదే ఆ గుడిలో తిరుగుతున్నట్టు స్ఫురించేది. ఆయన నోటితో మాట అనేవాడు కాదు. కళ్ళతోనే చూపులు విసిరేవాడు. ఆ చూపులకు దిక్కులు పిక్కటిల్లేవి...

పేరిశాస్త్రి జ్ఞాపకాలపుటలలో తండ్రి మెదిలాడు.

తన తల్లి ఆ మహానీయుడితో కాపురం ఎలా చేసిందో అనే ఆలోచన ఎన్నోసార్లు శాస్త్రి స్ఫురణకు తెచ్చుకుంటుండేవాడు.

పదహారేళ్ళకు పి.యు.సి. పాస్ అయిన రాత్రే ఇంట్లో తన భవిష్యత్తు గురించి నిర్ణయం జరిగిపోయింది.

మరి తన కొడుకో...?

పదహారేళ్ళకు అమెరికాలో వున్నాడు... ఏం చేస్తున్నాడో తెలుసుకున్న పేరిశాస్త్రికి తన జీవితంలో సాధించేదేమిటో అర్థమయింది.

అంతా శూన్యమే...

మాస్టారు అన్నట్టు... తను ఏనాడు పిల్లల పెంపకం విషయం కానీ, తన సంస్థల జీవితం ఏమవుతుందోనని కానీ ఆలోచన చేయలేదు...

తను.. తన ఉద్యోగం... తన భవిష్యత్... ధనార్జన... కోటీశ్వరుడు కావాలనే తపన! ఇరవై నాలుగు గంటలు యంత్రంలా పనిచేస్తూ... చివరకు తను యంత్రంగా మిగిలిపోయాడు.

"ఏమయ్యా శాస్త్రీ... జీవితంలో నువ్వు సాధించింది ఏమిటి? అని ఇప్పుడు మాస్టారు ప్రశ్నిస్తే తను ఏమని జవాబు చెప్పగలడు?

ఖచ్చితంగా ఇదే ప్రశ్న వేశాడు మాస్టారు.

పేరిశాస్త్రి సమాధానం చెప్పలేక మౌనం వహించాడు...

"సమాధానం ఎక్కడ దొరుకుతుం దయ్యా శాస్త్రీ... ఇదీ ఒక విధంగా నీ తప్పు

కాదులే! ఇది సహజమయిన నగటు మనిషి యొక్క చరిత్ర. చరిత్రలో ఎన్నో జరిగిపోతుంటాయి. ఎందరో మహా పురుషులు పుట్టారు... పెరిగారు... కాల గర్భంలో గతించిపోయారు.

"కొందరి గురించి మంచిగ, మరి కొందరి గురించి చెడుగ... చెప్పుకుంటున్నాం. జీవితమంటే అదే! శాస్త్రీ నువ్వు అమెరికా వెళ్ళడమే చరిత్ర. నీ చరిత్ర ఇంతటితో ముగిసిందనుకోకు... అక్కడి వాతావరణం వేరు... ఇక్కడి సమాజం వేరు... తెల్లజాతిని వృద్ధిపరిచి, గౌరవనీయమయిన బానిసలుగా డబ్బు సంపాదించుకునే వాళ్ళు ఎందరో వున్నారు. వాళ్ళలో నీవూ ఒకడివి...

"ధనార్జనే ముఖ్యం కాదయ్యా శాస్త్రీ. స్నేహం, ఆదరణ, అనురాగం, ఆప్యాయత, గౌరవం పట్ల అవగాహన ముఖ్యం. జీవితం పరుగు పందెం పరుగెత్తాలి. పరుగెత్తుతూనే ఉండాలి... ఎప్పుడు ఆగిపోతే అప్పుడు ఇంకొకరు అందుకుంటారు. అటువంటిది ఈ జీవితం... సంపాదించింది చాలు..."

పేరిశాస్త్రికి మాస్టారి మాటలు గుర్తుకొచ్చాయి...

అమెరికాలో వున్న ఆంజనేయశాస్త్రి అందరికి ఆర్.ఎస్.ఎస్.గా పరిచయమయినప్పటికీ పేరిశాస్త్రికి మాత్రం అంతకు మించిన ఆప్యాయతను చూపించే బంధువు... మార్గాన్ని నిర్దేశించే మాస్టారు...

అందుకే ఆర్.ఎస్.ఎస్. బోధనల ద్వారా స్ఫూర్తిని పొందగలిగాడు తను...

అక్కడి వాతావరణం మనోహరంగా వుంది.

ఒకవైపు సచ్చిదానందస్వామి మాటలు సింధుభైరవి రాగంలో 'పాహిమాం... పాహిమాం' అంటూ వినపడుతుంటాయి. మరోవైపు ఎక్కడో దూరంగా 'బుద్ధం శరణం గచ్ఛామి' అని పందమంది ఘోషిస్తున్నట్టు వినబడుతుంటుంది.

రామాలయం నుంచి బాలమురళీకృష్ణ పాడిన గీతాలు కేసెట్ల ద్వారా వినబడుతున్నాయి...

అక్కడి వాతావరణంలో ప్రశాంతత తప్పితే మరేమీ లేదు.

చిన్నా పెద్దా తారతమ్యాలు లేనేలేవు...!

అంతర్గత కులాభిమానాలు అసలు లేనే లేవు...!

ఆస్థులకు, అంతస్థులకు తావు లేదు!!!

ఆ రామాలయంలో పూజారి అందరికి గురువు... ఆ గురువు పేరిశాస్త్రి. ఆయన భార్య గాయత్రీదేవి ఆధ్వర్యంలో కొన్ని పాఠశాలలు, మరికొన్ని సాంకేతిక విద్యాసంస్థలు ముఖ్యంగా స్త్రీలవి ఎన్నో నడపబడుతున్నాయి.

ప్రాతఃకాలం!

ఆ సమయంలో రామాలయంలో సంపల సం జరుగుతుంటుంది.

తెలిసినవారి గోత్రాలు అడగకుండానే పూజలు చేస్తున్నారు. తెలియని వారిని అడిగి పూజలు చేస్తున్న పేరిశాస్త్రి ఉన్నట్టుండి కొన్ని క్షణాలపాటు మూగపోయాడు.

అందరినీ నామగోత్రాలు అడిగినట్టుగానే అతనినీ అడిగాడు పేరిశాస్త్రి... తన పేరు, గోత్రం



## 'ప్రేమ'ంటే భయపడే 'కాజోల్'

ఏవియం వారి 'మెరుపుకలలు' సెట్లో కాజోల్‌ను కలిసినపుడు ప్రేమ గురించి డిస్కషన్ వచ్చింది. దానికి ఆమె ఇచ్చిన సమాధానం 'ప్రేమ లేదు, దోమలేదు. నా డిక్షనరీలో 'లవ్' అనే పదమే లేదు. మా అక్కలిద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకున్నవారే. కానీ, ఇపుడు వాళ్ళు తమ భర్తలతో కాపురం చెయ్యడం లేదు. విడిపోయారన్న మాట. తెలియని వయసులో చేసిన తొందరపాటుకు ఇపుడు ఫీలవుతున్నారు. నేను ప్రేమ అనే మాటనే పట్టించు కోను" అందామె. కాగా, కాజోల్ అలనాటి హిందీ నటి తనూజ పుత్రిక.

చెప్పాడు అతను కూడా...

కానీ ఆ కంఠ స్వరానికి ఉలిక్కిపడి తలపైకెత్తి చూసిన పేరిశాస్త్రి అమాంతం ఆ మహనీయుడిని కౌగలించుకున్నాడు.

భోరున విలపించాడు...

"పేరిశాస్త్రీ... జీవితంలో అన్ని సాధించావు. ఇంకా ఎందుకు ఈ విచారం..."

ఇంట్లో అడుగు పెట్టిన ఆ మహనీయుడు పేరిశాస్త్రిని ఓదార్చుతూ అన్నాడు.

"శాస్త్రీ... గుర్తుందా... ఒకప్పుడు నిన్ను భారతదేశానికి వెళ్ళిపొమ్మని సలహా ఇచ్చేవాడిని... ఈనాడు నేను కూడా వచ్చేశాను. నీ గురించి వింటూనే వున్నాను. నువ్వు చేస్తున్న ప్రతి పనిని తెలుసుకుంటూనే వున్నాను. ఆ... గాయత్రి ఎక్కడ?"

నుదుట పెద్ద బొట్టు. ఒక పరిపూర్ణ స్త్రీమూర్తిగా చూడగానే చెయ్యెత్తి నమస్కరించాలనే భావన కలిగేలా ఉన్న గాయత్రి అప్పటికే వచ్చి అతనికి పాదాభివందనం చేసి, ఆ మహనీయుని పాదాల వద్ద కూర్చుండిపోయింది.

"మాస్టారు... ఆంజనేయశాస్త్రి దుర్గ... ఇలాంటి ఆశ్రమాలనే గోదావరి తీరాన నిర్మించాలనే ఉద్దేశంలో వెళ్ళి నాలుగు రోజులైంది. అసలిదంతా మీ పుణ్యమే మాస్టారూ... జీవితంలో పరమార్థాన్ని గ్రహించాను. జీవితానికి అర్థం వుండడం ఎంతో అవసరం. మితి మీరితే వ్యసనాలకు లోనవవలసి వస్తుంది. వ్యసనాలు మనిషిని దానవుడిగా చేస్తాయి.

"గీత చెప్పినట్టుగా జితేంద్రియాలను నిగ్రహించుకోనడం మానవ సాధ్యం కాదు కానీ మానవసేవను మించినది మరొకటి లేదు. అమెరికాలో మనం బానిసత్వం చేసి డబ్బు సంపాదించాం. అది కృత్రిమం మాస్టారూ... ఒక విధంగా అన్యాయం కూడా. పాశ్చాత్య నాగరికతతో పాటు విశృంఖలమయిన స్వేచ్ఛా జీవితాన్ని మన దేశంలో కూడా దిగుమతి చేస్తూనే వున్నాం."

పేరిశాస్త్రి మాటలను ఆశ్చర్యంలో వింటూండిపోయాడు ఆ మహనీయుడు.

"మాదక ద్రవ్యాలు మనిషిని క్రుంగదీస్తాయి. అలా పతనమైన వాళ్ళందరినీ తిరిగి ఇక్కడి జీవన స్రవంతిలోకి తీసుకు వెళ్ళాలనే ఉద్దేశంతోనూ, వృద్ధాప్యంలో తోడూ నీడా లేనివారికి నీడ కల్పించాలనీ, అనాథలుగా పెరిగి సమాజానికి చీడపురుగుల్లా మారకుండా వుండాలనే సదుద్దేశ్యంతో మీ మాటల వలనే ప్రభావితమై ఇవన్నీ నెలకొల్పాం.

"దేవాలయాల్లో క్రమ క్రమంగా భక్తి క్షీణించి పోతోంది. భక్తి స్థానంలో ధనార్జన, కులగజ్జి ప్రాకుతున్నాయి. కృష్ణా నదిలో నీళ్ళయితే లేవుగానీ మా గుడి చుట్టూ కల్లు, బ్రాందీ, సారాయి ప్రవహిస్తూనే వున్నాయి... మీరు గమనించారో లేదో... నా చిన్నతనంలో ఊరి బయట ఒక పోలేరమ్మ గుడి, రామాలయం, ఆంజనేయ స్వామి కోవెల లేదా శివాలయం వుండేవి. మరి ఇప్పుడేమో... ఎక్కడ చూసినా గుళ్ళు గోపురాలు ఎక్కువయ్యాయి...

పేరిశాస్త్రి చెప్పుకుపోతూనే వున్నాడు.

"శాస్త్రీ... అంటే ప్రజలలో భక్తి పెరిగి

పోయిందంటావా?"

"అది కాదు మాస్టారు... భక్తి స్థానంలో వ్యాపారం చోటు చేసుకుంటున్నది. ప్రజలలో పాపభీతి పెరిగింది. వుకూటి పురాణాలు ఎక్కువయ్యాయి. అనేక రకమైన ఇతిహాసాలు, నమ్మరానికథలు ప్రచారంలోకి వచ్చాయి. ప్రతి వ్యక్తి ఏదో ఒక స్వార్థంతో కాషాయం ధరించడం, గడ్డం పెంచుకోవడం, విభూది రుద్రాక్షలు ధరించి, తెలిసీ తెలియని నాలుగు కంఠస్థం చేసి, వాటిని వల్లె వేయడం స్వాములుగా చెలామణి అవడం...

"మాస్టారూ... భవానీ భట్టాచార్య నవల 'హి హు రైడ్స్ ఎ టైగర్' అలా వుంది మాస్టారూ... ప్రతి గుడివెనక ఒక కాలో వున్నాడు. ఎక్కడకు వెళుతున్నాం. ఏ దిశన ప్రయాణం చేస్తున్నాం అని తెలియని వారికి తాత్కాలికమయిన మజిలీ ఇది. ఒకప్పుడు ఈ అమరావతీ తీరాన బౌద్ధ స్థూపం నిర్మించారు. అందుకే మరచిపోయినట్టు వంటి బుద్ధుని బోధనలు తిరిగి వినిపించాలనే ప్రయత్నంలో వున్నాము. దుర్గ, అంజనేయశాస్త్రి, గాయత్రి ఈ మానవ సేవలో పూర్తిగా లీనమైపోయారు. మీ యొక్క సాధనలో ఇంకా ఎన్నో చేయాలనే తపన మాకు ఉన్నది... అంటూ ఆగిపోయింది పేరిశాస్త్రి గొంతు.

ప్రశాంతమయిన అక్కడి వాతావరణం ఒకసారిగా మారిపోయింది.


అక్కడి వారందరిలో ఒక్కసారిగా దుఃఖం పెల్లుబికింది.

ప్రజాపెల్లువను అరికట్టడం వారికి అసాధ్యమవుతోంది.

పేరిశాస్త్రి ఇకలేరు.

ఏదో చేయాలనుకున్నాడు... కానీ చేయలేకపోయాడు. సుఖప్రదమైన జీవితాన్ని బిడ్డ.. ప్రసాదించలేకపోయాడు. అభం శుభం తెలి..కుండా పెరిగిన గాయత్రి రైలు కూడా ఎక్కకుండా విమానంలో అమెరికా వెళ్ళింది. అదుపు ఆజ్ఞలలో మెలిగిన అప్పటి గాయత్రి ఒక్కసారిగా స్వేచ్ఛను రుచి మరిగి వదలలేక భర్తను, బిడ్డలను, ఇంటినీ... అన్నిటినీ వదులుకుని ఏవేవో చెత్త రుచులను చవి చూసింది. విస్కీ లేనిదే బ్రతకలేనేమోనని భావించి గాయత్రి ప్రస్తుతం మానవసేవలో నిరంతరం మునిగిపోయింది.

పేరిశాస్త్రి ధనార్జన గొప్పగానే చేయగలిగాడు. ఇప్పుడు అతి గొప్పగానే మానవ సేవను చేయగలిగాడు.



## లెక్చరర్

బాధ్యతగల అన్నగా 'హిట్లర్'లో నటించి ఆడపడుచుల అపూర్వ ఆదరణ అందుకుంటున్న మెగాస్టార్ చిరంజీవి గీతా ఆర్ట్స్ బ్యానరుపై అగ్రనిర్మాత అల్లు అరవింద్ సురేష్ కృష్ణ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో లెక్చరర్ గెటప్‌లో కన్పించబోతున్నారు. అభిమానుల్ని, ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకునే అంశాలున్న చిత్రం అని దర్శకుడు సురేష్ కృష్ణ చెప్పారు. మెగాస్టార్ సరసన ఓ కొత్త హీరోయిన్‌ని పరిచయం చెయ్యాలనుకుంటున్నట్లు చెప్పారు.

## నగ్నంగా షాపింగ్‌కి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ వ్యాపారాన్ని పెంచుకోవటానికి షాపుల వాళ్లు పబ్లిసిటీ మీద ఎక్కువ ఆధారపడుతున్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోని గ్యాస్‌లైట్ మ్యూజిక్ షాపు యజమాని జెఫ్ హ్యారినన్‌కి కూడా ఓ ఆలోచన వచ్చింది. ఒక రోజున తన షాపుకి ఎవరైతే నగ్నంగా షాపింగ్‌కి వస్తారో వారికి వారు కోరిన సి.డి. (కాంపాక్ట్ డిస్క్)లు ఉచితంగా ఇస్తానని ప్రకటించాడు. జెఫ్ ఊహించిన దానికంటే ఎక్కువగా నూట యాభై మంది కష్టమర్లు షాపు గేట్ ముందు బట్టలు విడిచి నగ్నంగా షాపులోకి వచ్చి వారికి నచ్చిన సి.డి.లను తీసుకువెళ్ళారు. ఇలా వచ్చిన వారిలో స్త్రీలు ఎక్కువ మంది కావటం జెఫ్‌కి మరింత ఆశ్చర్యం కలిగించింది. తన షాపుకి నగ్నంగా వచ్చిన వారికంటే అలా ఎవరొస్తారా చూద్దాం అన్న ఆసక్తితో వచ్చిన కష్టమర్ల వల్ల తను ఊహించిన దానికన్నా ఎక్కువ పబ్లిసిటీ కలిగించిందని చెపుతున్నాడు జెఫ్. ఈసారి ఎవరైతే తమ ఐబ్రోస్‌ని షేవ్ చేసుకుని తన షాపుకి షాపింగ్‌కి వస్తారో వారికి ఓ మంచి ఆకర్షణీయమైన బహుమతిని ప్రకటిస్తానంటున్నాడు జెఫ్ హ్యారినన్.

- డి.వి.యల్. నరేంద్ర.

## మొదటి బీరు

తాడేపల్లిగూడెంతో తనకి అవినాభావ సంబంధం ఉందని, ఇక్కడే చదివానని కృష్ణవంశీ చెప్పారు. చిన్నతనంలో క్లాసులు ఎగ్గొట్టి చిత్రాలు చూసేవాడినని, తెలిపారు. ఇక్కడే రైల్వే ప్లాట్‌ఫాం పై తను మొదటిసారిగా బీరు త్రాగానని, పైన్యూలు వద్ద కిళ్ళీ షాపులో సిగరెట్ త్రాగానని, చీకట్లో తన తండ్రినే అగ్గిపెట్టె అడిగానని అనాటి అనుభవాలు కృష్ణవంశీ తెలిపారు. తాడేపల్లిగూడెం బ్యాక్‌డ్రాప్‌గా 'సింధూరం' చిత్రం తీస్తున్నానని అన్నారు. నిన్నే పెళ్లాడుతా శతదినోత్సవ సందర్భంలో తాడేపల్లిగూడెంలో కృష్ణవంశీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవి.

మాస్టారి మాటల వలన తన తప్పు తెలుసుకున్న తరువాత కొడుకుని కూతురిని చూసినప్పుడల్లా అతని మనసును కలచి వేస్తుండేది.

ఆ కలతలే అతన్ని కబళించాయి...

తన తండ్రి పాటించిన గాంభీర్యం, కోపం తను చెలాయించకుండా, తన పిల్లలను ప్రత్యేక పద్ధతిలో పెంచాలి అనే ఆలోచనతో వీళ్ళకు అన్నీ అందుబాటులో వుండాలనే అహర్నిశలూ కష్టపడుతూ, తన తల్లికి తన తండ్రి ఇవ్వని స్వతంత్రాన్ని గాయత్రికి ఇచ్చి పేరిశాస్త్రి మానసిక వ్యాధులకు బాధలకు గురయ్యాడు.

చివరకు స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత కూడా సాంసార బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోయాడు.

విస్కీ వదిలిన గాయత్రి నూతనమయిన జీవితాన్ని ప్రారంభించింది...

కొడుకు, కూతురు అపారమైన మానవ సేవలో మునిగిపోయారు...

వారిని చివరి వరకూ ఏమీ అనలేక ఒక అసమర్థుడిగానే తనువు చాలించాడు పేరిశాస్త్రి.

ఒక ధ్యేయం అంటూ లేకుండా జీవితంలో ఎవరూ సాధించలేరు అని రుజువు చేశాడు పేరిశాస్త్రి...!